# అభివృద్ధిని చూసి ఆదరించాలి

■ అన్నివర్గాల సంక్షేమానికి ప్రభుత్వం కృషి ■ ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి ■ యువత శక్తివంచన లేకుండా కృషిచేయాలి
■ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి ■ బీఆర్ఎస్‌లో చేరిన యువకులు ■ రాజనగరంలో మంత్రి దంపతుల చండీహోమం



వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన రాయిగడ్డ యువకులు

వనపర్తి టౌన్, అక్టోబర్ 14 : అభివృద్ధి, సంక్షేమంలో తెలంగాణ దేశంలోనే నెంబర్‌వన్ స్థానంలో నిలిచిందని, ప్రజలు ఆలోచించి వచ్చే ఎన్నికల్లో ఓటు వేయాలని వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మంత్రి సమక్షంలో శనివారం జిల్లా కేంద్రంలోని రాయిగడ్డ కాలనీకి చెందిన యువకులు బీఆర్ఎస్‌లో చేరా రు. రాయిగడ్డకు చెందిన తోట మహేశ్ ఆధ్వర్యంలో 30మంది యువకులు చేరగా, వీరికి మంత్రి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. యువత బీఆర్ఎస్ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేయాలని కోరారు. అభివృద్ధి పనులను తమ వార్డుల్లో, కాలనీల్లో వివరించి ఓట్లను అభ్యర్థించాలని, అందుకు ప్రత్యేక చొరవ తీసుకోవాలని ఆయన సూచించారు. 60ఏండ్లలో చేపట్టని అభివృద్ధి సీఎం కేసీఆర్ నాయకత్వంలో కేవలం పదేండ్లలోనే చేసి చూ పించామన్నారు. నేడు తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నదన్నారు. ఇక్కడ అమలు చేసే సంక్షేమ పథకాలను కేంద్రం కాపీ కొడుతున్నదని తెలిపారు. అన్ని వర్గాల సంక్షేమానికి పాటుపడుతు న్న బీఆర్ఎస్‌ను ప్రజలు ఆదరించాలని కోరారు. ఈ ఎన్నికల్లో మరోసారి గెలిపిస్తే మరింత అభివృద్ధి చేసి మీకు సేవ చేస్తానని మంత్రి వెల్లడించారు. బీఆర్ఎస్‌లో చేరిన వారిలో రాజు, మహేశ్, రవి, చందు, నరేశ్, బాలకృష్ణ, రాము, శి వాజీ, రాణాతోపాటు 30మంది యువకులు ఉన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎ స్ నాయకులు ప్రేమ్‌నాథ్‌రెడ్డి, జోహెబ్, బొడ్డు శ్రీను తదితరులు ఉన్నారు.

## మంత్రి దంపతు చండీహోమం

వనపర్తి టౌన్, అక్టోబర్ 14 : జిల్లా కేంద్రంలోని రాజనగరం రామకేశ్వర ఆలయంలో శనివారం వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి చండీహోమం నిర్వహించారు. ఆలయంలో గణపతి, సుబ్రమణ్యం, రాహు కేతువులు, శనేశ్వరం, ఈశ్వరుని ఆలయాల్లో అభిషేకాలు చేశారు. రుత్వికి రణ దీక్షను స్వీకరించారు. మహారుద్ర చండీహోమాన్ని మంత్రి దంపతులు నిర్వహించారు. రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని కోరుకున్నట్లు మంత్రి చెప్పారు. గొర్రెల కాపరుల సంఘం జి ల్లా అధ్యక్షుడు కురుమూర్తియాదవ్, కౌ న్సిలర్ నాగన్నయాదవ్, విజయ్‌యాద వ్ దంపతులు చండీహోమం నిర్వహించారు. అనంతరం భక్తులకు వేదపండితు లు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. హోమంలో పండితులు సాయికుమార్‌శర్మ, శ్రావణ్‌కుమార్, శివరామశ ర్మ, మధుఆచారి, శ్రీనివాసశర్మ పూజా కార్యక్రమాలు చేపట్టారు. కార్యక్రమం లో మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, రాష్ట్ర గిడ్డంగుల శాఖ డైరెక్టర్ విజయ్, పురుషోత్తంరెడ్డి, మాణిక్యం, ఆవుల రమేశ్, నరసింహా, గిరి పాల్గొన్నారు.

# కాంగ్రెస్ కల్లబొల్లి కబుర్లు నమ్మరు

■ ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజు ■ బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నేతలు



ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న కాంగ్రెస్ నేతలు

వంగూరు, అక్టోబర్ 14: బీఆర్ఎస్ హయాంలో ఎంతో చిత్తశుద్ధితో నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని చూసిన ప్రజలు కాంగ్రెస్ కల్లబొల్లి కబుర్లు ప్రజలు నమ్మరని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు పేర్కొన్నారు. మండలంలోని ఉల్పర గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మైనార్టీ కోశాధికారి ఫజారుద్దీన్, పార్టీ నేతలు ఖాశీం, శేఖర్‌యాదవ్‌తోపాటు పదిమంది కార్యకర్తలు శనివారం అచ్చంపేటలో విప్ గువ్వల సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి గులాబీ కండువాలు వేసి విప్ గువ్వల సాధరంగా పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం విప్ గువ్వల మాట్లాడుతూ.. అచ్చంపేట నియోజకవర్గంలో ఎన్నికైన ఏ ఎమ్మెల్యే చేయని అభివృద్ధిని 9ఏండ్ల కాలంలో చేశానన్నారు. ఇది ముమ్మాటికి ప్రతిపక్ష పార్టీల నాయకులు బయటికి చెప్పకపోవచ్చు కానీ వారి మనస్సుకు తెలుసన్నారు. మూడోసారి అచ్చంపేట ప్రజల ఆశీర్వాదంతో ఎమ్మెల్యేగా గెలువడం ఖాయమన్నారు. కార్యక్రమంలో జీబీఆర్ యూత్ మండలాధ్యక్షుడు రమేశ్‌గౌడ్, ఉపసర్పంచ్ సహదేవ్, నాయకులు చందర్‌రెడ్డి పాల్గొన్నారు.

## పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు

■ ఎమ్మెల్యే మర్రి జనార్దర్‌రెడ్డి ■ కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్ఎస్‌లో చేరికలు



ఎ బీఆర్ఎస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే మర్రి

తెలకపల్లి, అక్టోబర్ 14: పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందరికీ అందుతున్నాయని ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి అన్నారు. శనివారం నాగర్‌కర్నూల్ జిల్లాకేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలకపల్లి మండలంలోని పెద్దపల్లికి చెందిన వాల్మీకి బోయ సంఘానికి చెందిన 50మంది కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి ఎమ్మెల్యే మర్రి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్‌లో చేరిన వాల్మీకి సంఘం నాయకులు మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం, ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి మా గ్రామానికి ఎంతో అభివృద్ధి చేశారని, అభివృద్ధికి ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు తెలిపారు. మళ్లీ ఎమ్మెల్యేగా మర్రి జనార్దన్‌రెడ్డిని గెలిపించుకొని నాగర్‌కర్నూల్‌ను మరింత అభివృద్ధి చేసుకుంటామని పేర్కొన్నారు. కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# విదేశీయులను ఆకర్షిస్తున్న పాలమూరు

◆ సీఎం కేసీఆర్ కృషితోనే సాధ్యమైంది
◆ ఎక్సైజ్, క్రీడా శాఖల మంత్రి శ్రీనివాస్‌గౌడ్
◆ విదేశీ మహిళలతో కలిసి బైక్‌రైడింగ్

మహబూబ్‌నగర్ అర్బన్, అక్టోబర్ 14 : ఒకప్పుడు తాగునీటి కోసం అవస్థలు పడిన మహబూబ్‌నగర్.. నేడు విదేశీ పర్యాటకులను సైతం ఆకర్షిస్తున్నదని ఎక్సైజ్, క్రీడా శాఖల మంత్రి శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. రాష్ట్రం ఏర్పడిన తరువాత సీఎం కేసీఆర్ సహకారంతో మహబూబ్‌నగర్‌ను అద్భుతంగా తీర్చిదిద్దడం వల్లే ఇదంతా సాధ్యమైందన్నారు. ఫ్రెంచ్ మోటర్ సైక్లిస్ట్ ఆలిసన్ గ్రున్ ఆధ్వర్యంలోని ఫ్రీ డబ్ల్యూ వేదిక ద్వారా ఫ్రాన్స్, అమెరికా, యూరప్, ఆస్ట్రేలియా, సింగపూర్, థా యిలాండ్‌కు చెందిన 8 మంది విదేశీ బైక్‌రైడర్లు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్న యాత్రను జిల్లా కేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో శనివారం మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ప్రారంభించారు. అనంత రం వారితోపాటు బైక్ రైడింగ్ చేశారు. బైపాస్ రోడ్డులో ఏర్పాటు చేసిన హ్యాండ్ ఫౌంటేయిన్ కూ డలి వద్ద ఫొటో దిగారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మహిళలకు ఆర్థిక అవకాశాలు అందిస్తూ అసాధారణమైన మోటర్ సైక్లింగ్ అనుభవాలను కల్పించేందుకు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న సంస్కృతి, సంప్రదాయాలను తెలుసుకునేందుకు ఫ్రీడబ్ల్యూ చేస్తున్న ప్రయత్నం చాలా గొప్పదన్నారు. ప్రస్తుతం తె లంగాణ, మహబూబ్‌నగర్ విదేశీ స్వర్గధామంగా మారిందన్నారు. రైడర్లు అలిసన్ గ్రున్, సద్రైన్, ఆస్లీ, జనెల్లి, జువేనా, స్టాసి, లారీ, సిగ్రిడ్, రచన బైక్ రైడింగ్ ద్వారా మహబూబ్‌నగర్, వికారాబాద్, నిర్మల్, వరంగల్, పోచంపల్లి మీదుగా హైదరాబాద్ చేరుకుంటారని తెలిపారు. ఎనిమిది మంది బైక్‌రైడర్లు 9 రోజుల పాటు బతుకమ్మ సంబరాలు, పర్యాటక ప్రదేశాలు సందర్శించడంతోపాటు కళాకారులు, చేనేత కార్మికులను కలుస్తారన్నారు. ఈ పర్యటనకు హైదరాబాద్‌కు చెందిన మోవో సంస్థ ఫౌండర్ జైభారతి మార్గనిర్దేశం చేస్తున్నారన్నారు. మహబూబ్‌నగర్‌లో జంగల్ సఫారీ, కేసీఆర్ ఎకో అర్బన్ పార్క్, శిల్పారామం, నెక్లెస్‌రోడ్డు, ట్యాంక్ బండ్, సస్పెన్షన్ బ్రిడ్జి, మన్యంకొండ ఆలయం సహా అనేక పర్యాటక ప్రాంతాలు ఎంతగానో ఆకర్షిస్తున్నాయని విదేశీ మహిళా బైక్ రైడర్లు పేర్కొంటున్నారు.



బైపాస్ రోడ్డులోని హ్యాండ్ ఫౌంటేన్ వద్ద బైక్ రైడర్లతో మంత్రి శ్రీనివాస్‌గౌడ్

## ప్రతిపక్షాలు అధికారంలోకి రావడం కల

■ కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

కల్వకుర్తి రూరల్, అక్టోబర్ 14: అధికారంలోకి వస్తామన్న ప్రతిపక్షాల కలల కలలుగానే మిగిలిపోతాయని కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ పేర్కొన్నారు. శనివారం కల్వకుర్తి పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ ప్రభావం తగ్గిపోయిందని, కాంగ్రెస్ పార్టీని ప్రజలు విశ్వసించే పరిస్థితిలేదన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ టికెట్లను అమ్ముకునే వాటి పైన శ్రద్ధగా ఉన్నదని.. ఇప్పటివరకు అభ్యర్థులను ప్రకటించని కాంగ్రెస్ పార్టీ ఆరు పథకాల పేరుతో ప్రజలను మోసం చేసే యత్నం చేస్తోందని. ఎమ్మెల్సీ కశిరెడ్డి నారాయణరెడ్డికి సీఎం కేసీఆర్ రాజకీయ జన్మను ప్రసాదిస్తే వెన్నుపోటు పొడిచి కాంగ్రెస్‌లో చేరి బీఆర్ఎస్, సీఎం కేసీఆర్‌ను విమర్శిస్తారా అని ప్రశ్నించారు. కశిరెడ్డి నారాయణరెడ్డి తన పదవికి రాజీనామా చేయాలన్నారు. పదేండ్ల కాలంలో జరిగిన సంక్షేమాన్ని అభివృద్ధిని చూసి బీఆర్ఎస్‌కు పట్టం కట్టాలని కోరారు. సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ దేశానికి రోల్ మోడల్ తెలంగాణను నిలిపారన్నారు. కల్వకుర్తి నియోజకవర్గంలో 16వ తేదీ నుంచి ఎన్నికల శంఖారావం పూరించనున్నామని పేర్కొన్నారు. కడ్తాల మండలం అన్మాస్‌పల్లి నుంచి ప్రారంభించి దసరా లోగా 7మండలాలు, 2 మున్సిపాలిటీల్లో సమావేశాలు నిర్వహిస్తామన్నారు. దసరా అనంతరం గ్రామాలవారీగా కార్యక్రమాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. నియోజకవర్గ సమన్వయ కమిటీతో సమావేశాలు నిర్వహించి దిశానిర్దేశం చేస్తామన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ ముందే ప్రచార రథం, ఎల్ఈడీ స్క్రీన్, కళాజాత బృందాలతో ప్రభుత్వ పథకాలను ప్రతిఒక్కరికీ వివరిస్తామన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

# దేదీప్యమానం.. శ్రీగిరిక్షేత్రం

○ శ్రీశైలంలో నేటినుంచి దేవీశరన్నవరాత్రి ఉత్సవాలు
○ ప్రత్యేక అలంకరణలో ప్రధాన ఆలయం, స్వాగత తోరణం
○ యాగశాల ప్రవేశంతో ఉత్సవాలు షురూ
○ నేడు శైలపుత్రిగా దర్శనమివ్వనున్న భ్రామరి
○ భృంగివాహనంపై విహరించనున్న స్వామి, అమ్మవార్లు

శ్రీశైలం, అక్టోబర్ 14: శ్రీశైల మహా క్షేత్రంలో ఆదివారం నుంచి దసరా శరన్నవరాత్రుల వేడుకలు ప్రారంభంకానున్నాయి. ప్రధానాలయంతోపాటు ఉప ఆలయాలు, ప్రాకారానికి చేసిన విద్యుత్ దీపాలంకరణతో దేదీప్యమానంగా వెలిగిపోతున్నాయి. ఆలయ ఈవో పెద్దిరాజు దంపతులు అర్చక వేదపండితులతో కలిసి ఆదివారం ఉదయం పసుపు, కుంకుమ, పూలు, పండ్లతో ప్రధాన గోపురం నుంచి ఆలయ ప్రవేశం చేసి గణపతి పూజ, స్వస్తి పుణ్యాహవాచనం, దీక్ష సంకల్పం, కంకణ పూజ, రుత్వికగ్వరణం, అమ్మవారి యాగశాల ప్రవేశం, అఖండదీప స్థాపన, మండపారాదన కార్యక్రమాలు చేయనున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. అదేవిధంగా స్వామివారి ఆలయ యాగశాల ప్రవేశం, శివసంకల్పం, గణపతి పూజ, చండీశ్వర, వాస్తు పూజ, రుద్రకలశ స్థాపన, స్వామివారికి మహాన్యాసపూర్వక రుద్రాభిషేకం చేయనున్నారు. మధ్యాహ్న కాలార్చన, సహస్రనామార్చన, మహానివేదన అనంతరం సాయంకాలం జపానుష్టానాలు, అంకురార్పణ, అగ్నిప్రతిష్టాపన, నవవార్చన, కుంకుమార్చన, రుద్రహోమం, చండీహోమం నిర్వహించనున్నట్లు ఆలయ స్థానాచార్యులు పూర్ణానంద ఆరాధ్యులు తెలిపారు. సాయంత్రం అలంకార మండపంలో ఉత్సవమూర్తులకు ప్రత్యేక అలంకార పూజలు చేసి గ్రామోత్సవనంతరం రాత్రి సుహాసినీ పూజ, కాళరాత్రిపూజలతో తొలిరోజు నవరాత్రి మహోత్సవం జరుగుతుందని ఈవో పెద్దిరాజు తెలిపారు. ఆదివారం భ్రమరాంబ, మల్లికార్జున స్వామి, అమ్మవార్లు భృంగి వాహనంపై గ్రామోత్సవంలో విహరించనున్నారు. శైలపుత్రిగా దర్శనమిచ్చే భ్రామరిని చూసేందుకు అధికసంఖ్యలో రానున్న భక్తులకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు అధికారులు తెలిపారు.



విద్యుద్దీపకాంతులతో వెలిగిపోతున్న ఆలయ గోపురాలు